# వామన గుంటలు

చిన్నప్పుడు తను ఆడుకునే వామనగుంటలు అనే ఆట గురించి నాకు వివరంగా తెలియచెప్పిన మా అమ్మ మాగంటి ప్రసూన గారికి ధన్యవాదాలు.

వామనగుంటలు కొయ్యతో చేప ఆకారంలో రెండు వరసల్లో ఉండేటట్టుగా చేస్తారు. ఆ రెండు వరసల్లో చెరి ఏడు గుంటలు ఉంటాయి. ఒక్కొక్క గుంటలో ఐదు చింత గింజలు వేస్తారు. అలా వేసాక ఏదో ఒక గుంటలో గింజలు తీసుకుని పక్క గుంటనుంచి ఒక్కొక్క గుంటలో ఒక్కొక్క చింతగింజ చొప్పున వేస్తూ పోవాలి. అలా వెయ్యటం అయిపోయాక ఆరవ గుంటలో కాయలు తీసుకుని మళ్ళి ఇందాకటిలాగే చెయ్యాలి.

ఇలా చేస్తూ పోతూ ఉంటే మధ్యలో గుంట ఖాళీ వస్తే దాన్ని చేత్తో తట్టి తరువాతి గుంటలో ఉన్న చింతగింజలు తీసుకోవాలి. దీన్ని లబ్బి లేక ధనం లేక ఐశ్వర్యం అంటారు. ఒక వేళ ఎప్పుడయినా రెండు గుంటలు ఖాళీ వస్తే రెండవ వారు ఆట మొదలు పెడతారు. అదండీ వామన గుంటలు ఆట సంగతి.

ఇంకా బోల్డన్ని ఆటల విశేషాలు మీ ముందుకు తీసుకుని రావటానికి ప్రయత్నం చేస్తాను

మీ వంశీ

Keywords: vAmana gunTalu aaTa, vAmana gunTa, labbi, dhanam, aiSwaryam, chinta ginjalu



PDF created with pdfFactory trial version www.pdffactory.com